బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్ రూరల్, మార్చి 23 : మండలంలోని మాచినేని పల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకుడు రామచందర్ రావు అకాల మర ణవార్త తెలు సుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధ న్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి రామ చందర్‌రావు మృత దేహా నికి పూలమాల వేసి నివాళుల ర్పించి కుటుంబాన్ని మనోధైర్యా నిచ్చారు. అనంతరం అంత్యక్రి యలో పాల్గొన్నారు. కార్యక్ర మంలో హర్షవర్ధన్‌రెడ్డితో పాటు మాజీప్రజా ప్రతిని ధులు, బీఆర్ ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్, టీ స్టాళ్ల తనిఖీలు

సూపర్‌మార్కెట్లో తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి

నాగర్‌క ర్నూల్ టౌన్, మార్చి 23 : జిల్లా కేంద్రంలోని సూపర్‌మార్కెట్లలో నాసిరక మైన వస్తువులతో పాటు కాలం చెల్లిన వస్తు వుల అమ్మకాలు జరుపుతున్నారని ఫిర్యా దులు అందడంతో నాగర్‌క ర్నూల్ ఫుడ్ సే ఫ్టీ జిల్లా అధికారి మనోజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. అందులోని వస్తువులను నాణ్యత ప్రమా ణాలు కాలం చెల్లిన బార్కోడ్ వంటి వివరాలను పరిశీలించి మోర్‌సూపర్ మా ర్కెట్‌పై కేసు నమోదు చేయడంతో పాటు మరికొన్ని పదార్థాలను టెస్టింగ్ కోసం ల్యా బ్‌కు పంపినట్లు తెలిపారు. అనంతరం జి ల్లా కేంద్రంలోని నల్ల మైసి రోడ్డులోని ఆన్ టీ స్టాల్‌ను కూడా తనిఖీ చేశారు. ప్రజాఆరో గ్యంపై ప్రభావం చూపే నాసిరకమైన టీ పొ డి వాడితే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఇతర పరిసరాలు శుభ్రత పాటించాలని సూచించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న విద్యార్థులు

కోడేరు, మార్చి 23 : తమ తోటి స్నేహి తుడు అకాల మరణం చెందగా తోటి స్నేహి తులు అతన్ని కుటుంబానికి అండగా నిలిచి రూ.55వేల నగదును అంద జేశారు. కోడే రుకు చెందిన మద న్‌మోహన్ గత మూడు నెలలకిందట గుండెపోటుతో మృతి చెందా డు. అతడితో పాటు జిల్లా కేంద్రంలోని నేష నల్ హైస్కూల్ 1998 పదోతరగతి బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం రూ.55వేలు ఆర్థిక సాయం చేశారు. మద న్ మోహన్ కుటుం బానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వెన్నచెర్ల ప్రభుత్వ పాఠశాల 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

పెద్దకొత్తపల్లి, మార్చి 23 : మండలంలో ని వెన్న చెర్ల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా ప రిషత్ పాఠశాలలో 1997-98 బ్యాచ్ పూ ర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలో ని శుభమస్తు ఫంక్షన్‌హా ల్‌లో ఆత్మీయ స మ్మేళన సమావేశం నిర్వ హించారు. ఈ సం దర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన సుధాకర్, కృష్ణయ్య, బాలరాజు, ప్రకాష్‌శర్మ, సత్యనా రాయణరెడ్డిలను పూర్వ విద్యార్థులు ఘ నంగా సన్మానించారు. కార్యక్రమంలో పూ ర్వ విద్యార్థులు సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, కురుమయ్య, రాజు, సలేశ్వరం, భాస్కర్‌రెడ్డి, లింగం, భార్గవి తదితరులు ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

బిజినేపల్లి, మార్చి 23 : మండల కేం ద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చ దువుకున్న బాలకృష్ణ ఈనెల 17న మృతి చెందాడు. 2003-04 సంవత్సరంలో పదోత రగతి చదువుకున్న తో టిమిత్రులు కుటుం బా న్ని పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయా న్ని అందజేశారు. భవిష్య త్‌లో కూడా స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటా మన్నారు. కార్యక్రమంలో మిత్రులు తదిత రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 23 : భగత్‌సింగ్ స్ఫూ ర్తితో ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వ తాలు పిలు పునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌర స్తాలో భగ త్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. యువత ఉద్యోగ ఉపాధి అవకా శాల కోసం నరేంద్రమోదీ అధికా రంలో యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతూ పరిశ్రమ లను మూత పె డు తున్నారన్నారు. అందుకే యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఉద్యమిం చాలన్నారు. భ గత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఈ దేశ స్వాతంత్ర్యం కో సం నవ్వుతూ ఉరి కంభం ఎక్కారని కొని యా డారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను విస్మరిస్తూ పాలన కొనసా గిస్తున్నారని హామీల అమలుకు ఉద్యమం చేయాలని యువతను కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, జిల్లా కమిటీ సభ్యులు పాదిల రామయ్య, మాజీఎంపీటీసీ యా దయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాగపూర్ మధు, వెంకటేశ్, రవి, కుర్మయ్య, వెంకటయ్య, రాజు, కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శకం

కొల్లాపూర్ రూరల్, మార్చి 23 : భగత్‌సింగ్ యువతకు మార్గదర్శకమని బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు శేఖర్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమవసతి స్వగృ హం(ఏ)లో విద్యార్థులతో కలిసి భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వ హించారు. ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ విద్యార్థిసంఘం మండల నాయకులు జయరాం, సాంబశివ , సందీప్, వం శీ, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, మార్చి 23 : యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్న శ్యాం సుందర్ పిలు పునిచ్చారు. మండలంలోని గుంతకోడూరు, తాడూరు, అంతారం, ఐతోల్ గ్రామాల్లో డీవైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో భగ త్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చి త్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమ ంలో కేవీపీఎస్ జిల్లా అధ్య క్షుడు అంతటి కాశన్న, డీవైఎఫ్ఐ నాయకులు దాసరి శంకర్, వ్యవ సాయ కార్మిక సంఘం నా యకులు కాశన్న, పరుశరాములు, శ్రీనివా సులు, బాలరాజు, అర్జున్, లక్ష్మయ్య తదితరులు పాల్గొ న్నారు.

నాగర్‌కర్నూల్‌లో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా నాయకులు

కొల్లాపూర్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

పాఠ్యాంశంలో చేర్చాలి

అచ్చంపేట రూరల్, మార్చి 23 : భగత్‌సింగ్ చరిత్రను విద్యార్థుల పాఠ్యాం శలో చేర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు వర్ధం సైదులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఆశ్రమపా ఠశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహంలో భగ త్‌సింగ్ వర్ధం తిని నిర్వ హించి ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో వీరుల పోరాటాలను తీసి వేయడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం లింగ స్వామి, నాయకులు రంజిత్, మహేశ్, రవి, రాజు, సాయి, సంజు విద్యార్థులు పాల్గొన్నారు.

అమరులకు జోహార్లు

అచ్చంపేట టౌన్, మార్చి 23 : అమరులకు జోహార్లు అని ఆదివారం అచ్చంపేట పట్ట ణంలోని టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యా యుడు శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ రాజ్‌గురు సుఖదేవ్ భగత్ సిం గ్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో నరసింహ, మహి ళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మార్చి 23 : మండలకేంద్రంలో, కంసా నిపల్లి గ్రామాల్లో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర సమర యోధులు భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదే వ్‌ల 94వ వర్ధంతి సభలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారతదేశంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకా శాల కోసం భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు రాములు, వెంక టయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

చారకొండ, మార్చి 23 : స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులో ఉరికం భాన్ని ముద్దాడిన యువ కిశోరుడు భగ త్‌సింగ్ స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమించాలని ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, సీపీఐ జిల్లా నేత శ్రీని వాసులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర ప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో సీపీఐ చారకొండ, వంగూరు మండల కార్యద ర్శులు అశో క్‌గౌడ్, శ్రీను, నాయకులు హరినా థ్‌రాజ్, సత్యం, శ్రీనివాసులు, నర్సింహ, పార్థసారథి, దశరథం, ముత్యాలు, సత్తార్, లక్ష్మయ్య, వెంకటయ్య, నర్సింహ తది తరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

పెద్దకొత్తపల్లి, మార్చి 23 : చిన్న వయస్సులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ్ దేవ్‌ల జీవితాలను నేటి యువతకు ఆదర్శప్రాయమని ఆవోపా కొల్లాపూర్ నియోజకవర్గ అధ్య క్షుడు ప్రేమ్ కుమార్, ఉపాధ్య క్షుడు ప్రదీప్‌కుమార్‌లు అన్నారు. ఆది వారం మండలంలోని కల్వకోలు గ్రామంలో ఆవోపా జిల్లా అధ్య క్షుడు కోదండరాములతో కలసి భగత్ సింగ్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు విష్ణుమూర్తి, పుల్లయ్య, రాజు, రామయ్య, మణికంఠ, శ్రీదేవి, శ్రీలత, రాధిక, సుప్రియ, ఉమా, కుసుమ, నిర్మల, హారిక, వెంకటమ్మ పాల్గొన్నారు.

వంగూరులో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

అచ్చంపేటలో మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లాధ్యక్షుడు సైదులు

చారకొండలో...

పెద్దకొత్తపల్లిలో ఆవోపా ఆధ్వర్యంలో..

ఉప్పునుంతల : కంసానిపల్లిలో..

అచ్చంపేట పట్టణంలో ..

దివ్యాంగుల రౌండ్‌టేబుల్ సమావేశం

మాట్లాడుతున్న రాష్ట్ర, జిల్లా దివ్యాంగ కమిటీసభ్యులు

అచ్చంపేటటౌన్, మార్చి 23 : అచ్చంపేట పట్టణంలో దివ్యాంగుల కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతి థిగా రాష్ట్ర ఉపాధ్య క్షుడు కొడావత్ రవి, ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ పాల్గొని మాట్లా డారు. యుడీఐడీ కార్డు మీద కూడా అవగా హన కల్పిం చడం జరి గిందని, రాజీవ్ యువ వికాసంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ లోన్లలో, ఇందిరమ్మ ఇండ్లలో 5 శాతం దివ్యాం గులకు కే టా యించాలని వారు కోరారు. అచ్చంపేట కేంద్రంలో ది వ్యాం గుల కమిటీ హాల్ పూర్తిగా నిర్మాణం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు శంకర్, దేవేం దర్, ప్రసాద్, శంకర్, గణేశ్, ఆంజ నేయులు, బాల స్వామి, మల్లయ్య, రామస్వామి, జబ్బార్, జోగురాం, మురళి, రవీంద్ర గౌడ్, లక్ష్మయ్య, శేఖర్, సైదులు, సాయిరాం, అని త, భాగ్యలక్ష్మి, చందులాల్, రాధా, జయమ్మ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నాగర్‌క ర్నూల్ టౌన్, మార్చి 23 : దేశ కోసం ప్రాణాలర్పించిన భగ త్‌సింగ్ రాజుగురు సుఖ్‌దేక్‌ల బలిదా న దివాస్ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సీనియర్ ప్రచారక్ ప టోళ్ల రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈ దమ్మ గుడి పరిసరాల్లో దాదాపు 60 మందికి రక్త దానం చే యడం జరిగింది. ఈ సందర్భంగా సేవా భారతి జిల్లా అధ్య క్షుడు సాయిబాబు మాట్లాడుతూ.. ఎంతోమంది జీవితాల ను ఆపదలో ఆదుకునే భాగ్యం దక్కినందుకు అదృష్టవంతు లుగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పుల్లా రెడ్డి, రోహిత, యువకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పెద్దకొత్తపల్లి, మార్చి 23 : మండల కేంద్రంలో ఆదివా రం మాజీ ఎంపీటీసీ దండు నరసింహా, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ డ్డెలు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు బాలయ్యకు రూ.60వేలు, శ్రీదేవికి రూ.40వేల చెక్కులను అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ దవాఖానల్లో మెరు గైన చికిత్స చేయించుకున్న వారి ఆర్థిక భారం కలగ కుండా ప్రభుత్వం బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూ తను అందింస్తోందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డిగోపుల ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, శశికళ, కూర రాముడు, దండు చంద్రయ్య, సాయిలు, రా ముడు, భరత్ తదితరులు ఉన్నారు.

రథయాత్రను విజయవంతం చేయాలి

చారకొండ, మార్చి 23 : ధర్మ సమాజ్ పార్టీ వ్యవ స్థాప కుడు డాక్టర్ విశారధన్ ఏప్రిల్ 14 నుంచి చేపట్టే లక్ష కిలో మీటర్ల రథయాత్రను విజయవంతం చేయాలని ధర్మ స మాజ్ పార్టీ మండల అధ్య క్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఆది వారం మండలకేంద్రంలో మాభూమి రథయాత్ర వాల్ పో స్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల రాజ్యా ధికారం కోసం విశార ధ న్ లక్ష కిలో మీటర్ల మాభూమి రథయాత్రను ఆదిలాబాద్ నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రథయాత్రకు అన్ని వర్గాల ప్రజలు భాగ స్వా ములు కావాలని కోరారు. కార్యక్ర మంలో డీఎస్పీ మండల ఉపా ధ్య క్షుడు మల్లేశ్, నాయకులు మల్లేశ్, మొగులయ్య, మహేశ్, వెంకటయ్య, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

•ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

నర్సాయపల్లిలో సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి జూపల్లి.

కోడేరు, మార్చి 23 : ప్రజా సమస్యలను పరిష్కరిం చడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్ పర్యా టక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో జాతీ యఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.11ల క్షతో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణా నికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అంత ర్గత రోడ్లు ప్రాంతాల్లో సీసీరోడ్లు నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నిరకాలా చర్యలు తీసుకుంటు న్నట్లు వివరించారు. ప్రజల సమస్యలు దశల వారిగా పరి ష్కారం చేస్తామన్నారు. అనంతరం బాడుగదిన్ని గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వ హించారు. అర్హులైన ప్రతిపేదవా రికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. తదనంతరం మైలారం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, మాజీ సర్పంచు ఆంజ నేయులు, నాయకులు బాలపీరు, హను మాన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఐరన్ లోడ్ లారీబోల్తా

రోడ్డుకు అడ్డంగా పడి లారీ

• నలుగురికి గాయాలు

చారకొండ, మార్చి 23 : మండలంలోని కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై అదుపుతప్పి ఐరాన్ లోడ్ లారీ బోల్తా పడిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. ఎస్సై శంషా ద్దీన్ కథనం ప్రకారం.. కల్వకుర్తి నుంచి దేవరకొండ వైపు ఐర న్‌లోడుతో వెళ్తున్న భారీ లారీ జూపల్లి సమీపంలో అదు పుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప ర్యాంపుకు ఢీకొట్టి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో లారీలో ఉన్న ఇనుప రాడ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ క్రమంలో లారీ ముందు వెళ్తున్న ఆటో వెనుక భాగంలో ఇనుప ర్యాంపు ఎగిరి వచ్చి ఆటోపై పడటంతో ఆటోలో ప్రయా ణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయా లైయ్యాయి. లారీ డ్రైవర్‌కు గాయా లైనట్లు ఎస్సై చెప్పారు. భారీ లారీ జాతీయ రహ దారి అడ్డంగా పడిపోవడంతో వాహనాలు భారీగా నిలిచి పో యాయి. దాదాపు రెండుగంటల పాటు ఎక్సవేటర్ సహా యంతో లారీని పక్కగా తొల గించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తిమ్మాజిపేటలో భారీ వర్షం

భారీ వర్షానికి చేగుంట గేట్‌వద్ద పడిపోయిన చెట్లు

తిమ్మాజిపేట, మార్చి 23 : మండలకేం ద్రంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం సాయం త్రం భారీవర్షం కురిసింది. 5 గం టల తర్వాత ప్రారంభమైన వర్షం దాదాపు అరగంట పాటు కురిసిం ది. దీంతో పాటు అక్కడక్కడ వడ గండ్లుపడ్డాయి. ఈ వర్షంతో వేడి గా ఉన్న వాతావరణం కొంత చల్లబడింది. అయితే వనగండ్ల పడటం తో రైతులు ఆందోళన చెందారు. అయితే చాలా గ్రామాల్లో వరిపైరు పొట్టదశలో ఉండటంతో పెద్దగా నష్టం జరగలేదని రైతులు తెలిపారు. కా గా చేగుంట గేట్ సమీ పంలో ఈదురుగాలులతో భారీ వృ క్షాలు, కరెంట్‌స్తం భాలు నేలరాలాయి. రహదారులపై పడడం తో ప్రయా ణికులకు ఇబ్బందులకు గుర య్యారు. ఈ వర్షం తో మెట్టపంటలకు కొంత మేలు జరు గుతుందని పలు వురు తెలిపారు.

సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించాలి

చారకొండ, మార్చి 23 : సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి ఆలయ భూములు సాగు చేస్తున్న గిరిజనులకు ప్రభుత్వం పూర్తి హక్కు కల్పించాలని అగ్రహారంతండా, గైరా న్‌తం డాలకు చెందిన గిరిజనులు హైదరా బాద్‌లో ఎంపీ మల్లు రవి నివాసంలో ఆదివారం కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. అడవీ కొట్టుకొని రెండు తరాలుగా సాగు చేస్తున్న భూములకు తమకు అన్ని హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదేవి ధంగా సిరుసనగండ్ల సీతారామ చంద్రస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యిం చాలని ఆలయ మాజీ చైర్మన్ డేరం మల్లికార్జున్‌శర్మ ఎంపీని కోరారు. కలిసిన వారిలో గిరిజనులు సరిరాంనాయక్, రవి నాయక్, సంతో ష్‌నాయక్, రాంలాల్‌నాయక్, శివనాయక్ తదితరులు ఉన్నారు.

వనమహోత్సవాలు ప్రారంభం

వంగూరు, మార్చి 23 : మండలంలోని వివిధ గ్రా మాల్లో యాసంగి కాలంలో జరిగే వనమహోత్సవా కార్య క్రమాలు ఘనంగా ప్రాపరంభమయ్యాయి. మండలంలోని గాజర, తిప్పారెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం వనమహోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తమ వ్యవ సాయ పొలంలో చేసుకున్న వంటలను గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి సామూహిక వనభోజనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జాతర సభ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 23 : బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ కో ఆర్డినేటర్ దాగిళ్ల దయానందరావు అధ్య క్షతన జిల్లా కేంద్రంలో జిల్లా అసెంబ్లీ కమిటీల సమీక్షా సమావేశం నిర్వ హించారు. సెంట్రల్ కో ఆర్డినేటర్ దాగిళ్ల దయానందరావు మాట్లాడుతూ.. ఏప్రిల్ మొదటి వారంలో అన్ని అసెంబ్లీ జిల్లా కమిటీలు పూర్తి చేయాలని కోరారు. హైదరా బాద్‌కు అన్ని కమిటీలపై సమీక్ష చేయడా నికి బీఎస్పీ జాతీయ సమన్వయకర్త ఎంపీ రాంజీ గౌతమ్ రానున్నారని అప్పటిలోగా నాయకులు, కార్యకర్తలు సమి ష్టిగా పని చేసి అసెంబ్లీ, జిల్లా కమిటీలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ జిల్లా అధ్య క్షుడు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ.. ఏప్రిల్‌లో కాన్షీరాం అంబేద్కర్ జ్యోతిరావుపూలే జయం తు సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఎస్పీ అధ్వర్యంలో అంబేడ్కర్ జాత రను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీహర్షముదిరాజ్, కల్వకుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మీసాల రమేశ్‌ను అధ్య క్షు, సెంట్రల్ కో ఆర్డినే టర్ సమ క్షులో నియ మించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, జిల్లా ఇన్‌చార్జ్ పృథ్వీరాజ్, కోశా ధికారి వెంకటేశ్, అసెం బ్లీ ఇన్‌చార్జ్‌లు మోహన్‌రెడ్డి, కృపానందం, అధ్య క్షుడు కల్యాణ్ పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వలో యువకుడి మృతదేహం లభ్యం

లభ్యమైన యువకుడి మృతదేహం

బిజినేపల్లి, మార్చి 23 : మండలంలోని కారుకొండ గ్రామ శివా రులో కేఎల్ఐ కాల్వలో ఆది వారం సాయింత్రం యువకుడి మృతదేహం లభ్య మైంది. స్థాని కుల వివరాల ప్రకారం.. గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద సుమారు (28) యువకుడి మృతదేహం నీళ్లలో కోట్టుక పో తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో,ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నీళ్ల నుంచి మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్‌మార్టం కోసం నాగర్‌కర్నూల్ దవా ఖానకు తర లించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

ఊర్కొండ, మార్చి 23 : మండలంలోని ఇసుకట్రాక్టర్ ఆదివారం తెల్లావారు జామున రేవల్లి శివారులో పట్టుకు న్నట్లు ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై కృష్ణతేజ తెలిపిన వివరాల ప్రకారం.. దుందుభీ వాగు నుంచి రాత్రివేళలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో పట్టు బడ్డారన్నారు. మిడ్జిల్ గ్రామానికి చెందిన రాములు ట్రాక్టర్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

చారకొండ, మార్చి 23 : మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేం దుకు చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించినున్నట్లు పంచాయతీ కార్యదర్శి గణేశ్ తెలిపారు. ప్ర